## కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్



**గుంటూరు జూన్10 (నిఘా న్యూస్)**

అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా ..మిగతా 2లో


# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 11 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 66, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




2లో..

## కాశీలో నకిలీ పూజారుల అరెస్టు

# వేలెత్తి చూపలేని మోడీ పాలన



**ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ పార్టీ ఆరోపణలు చేయలేదు**

**ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ**

**మోడీ విధానాలు పాటించక అప్పుల్లో కూరుకు పోయిన తెలంగాణ: కిషన్ రెడ్డి**

**మోడీ 11 ఏళ్ల అభివృద్ధిపై పుస్తకం విడుదల**

**కూటమి పాలనలోనే ఏపీ అభివృద్ధి: పురందేశ్వరి**



**విజయవాడ జూన్10 (నిఘా న్యూస్)**

మోదీ నాయకత్వంలో ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగు తోందన్నారు. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండ కూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల ..మిగతా 2లో



# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్

**ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుక**

**హైదరాబాద్ జూన్ 10(నిఘా న్యూస్)**

హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడిరది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నా రన్నారు. ఫిలిం ..మిగతా 2లో

## మహిళలకు క్షమాపణలు చెప్పడంలో వైసీపీకి నామోషీ ఎందుకు

**మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం**

**మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు**

**ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



2

## ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**

**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**

**కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు**

**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**



2



## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

**అనంత జిల్లాలో ఘటనలపై సీఎం చంద్రబాబు సీరియస్**

**పోలీస్ అధికారులతో సమీక్ష.. కఠిన చర్యలకు ఆదేశం**

**అమరావతి,జూన్10(నిఘా న్యూస్):**

ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే ..మిగతా 2లో

## మంది మార్బలంతో... నేడు కమిషన్ ముందుకు కేసీఆర్



**మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు**

**చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు**

**భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్**

**గజ్వేల్,జూన్10(నిఘా న్యూస్):**

కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ ..మిగతా 2లో



## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

**తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి**

**రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ**

**ఏడాదిన్నరలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు**

**ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు**

**ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

2

## మైనర్ అత్యాచారం కేసులో... మరో ఏడుగురు దుర్మార్గుల అరెస్ట్

**అనంతపురం జూన్ 10(నిఘా న్యూస్)**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో ఓ మైనర్ బాలికపై రెండేళ్లుగా వేర్వేరుగా 14 మంది కామాంధులు అత్యాచారం చేసిన ఘటనల తీవ్ర కలకలం రేపుతోంది.. అయితే, ఈ కేసులో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. గతంలోనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా. తాజాగా, మరో ఏడుగురు నిందితులు అరెస్ట్ చేసిన రామగిరి పోలీసులు.. పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ ఎదుట నిందితులను హాజరుపరిచారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి ..మిగతా 2లో

## సజ్జలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయండి

**డీజీపీకి, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ లేఖ**



2

# వేలెత్తి చూపలేని మోడీ పాలన

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడిరచారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1,300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిల్కెట్ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు.

## కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్

మొదటి పేజీ తరువాయి...

వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షి యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కాశీలో నకిలీ పూజారుల అరెస్టు

**వారణాసి జూన్ 10 (నిఘా న్యూస్)**

మోసాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. తాజాగా వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో పూజారులుగా నటిస్తూ భక్తులును మోసం చేస్తున్న 21 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఆలయంలో దర్శనం, పూజల ఏర్పాటు పేరుతో అనధికార వ్యక్తులు డబ్బు తీసుకుంటూ సందర్శకులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని గత కొన్ని రోజులుగా అనేక ఫిర్యాదులు అందాయని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ దశాశ్వమేధ అతుల్ అంజన్ త్రిపాఠి తెలిపారు.

## సజ్జలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయండి

**డిజిపికి, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ లేఖ**

**అమరావతి జూన్ 10(నిఘా న్యూస్)**

రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన దూషణలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీశాయని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానకర భాషను ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని రఘురామ కోరారు. అమరావతి మహిళలపై ఓ ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న మహిళలను ఉద్దేశించి సజ్జల నోరు పారేసుకున్నారు. వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిశాచాలు కూడా ఇలా చేయరేమో, వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు. పూర్తిగా సమన్వయంతో కమ్ముకుని కొట్టాలని ప్రయత్నిస్తోంది. ఇవేవీ సహజమైనవి కావు, వ్యవస్థీకృతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలే అని సజ్జల వ్యాఖ్యానించారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

**తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి**

**రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ**

**ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు**

**ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు**

**ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్,జూన్10(నిఘా న్యూస్):**

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది.

## ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్,జూన్10(నిఘా న్యూస్):**

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## మైనర్ అత్యాచారం కేసులో... మరో ఏడుగురు దుర్మార్గుల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం కేసులో పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వానికి ఆపాదిస్తూ కొన్ని మీడియాలు తప్పుడు కథనాలు రాయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.. జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లాలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రై-మ్ రేట్ 31 శాతం తగ్గినట్టు వెల్లడిరచారు. కాగా, మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళ్లుగా బాలిక శరీంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టు-కోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు- అయ్యింది.. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలికపై గత రెండేళ్లుగా వేర్వేరుగా.. పలుమార్లు అత్యాచారం చేశారు కామాంధులు.. ఆమె ప్రైవేట్ పార్ట్స్ బలవంతంగా టచ్ చేస్తూ.. శరీరంపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ.. పైశాచిక ఆనందం పొందారులు.. అయితే, మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామగిరి పోలీసులు. ఈ అత్యాచార కేసును ఛేదించారు.. అందులో ఆరుగురిని అరెస్ట్ చేశారు.. ఇక, తాజాగా, మరో ఏడుగురిని అరెస్ట్ చేయడంతో.. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 13కు చేరింది.

## మంది మార్బలంతో... నేడు కమిషన్ ముందుకు కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

మొదటి పేజీ తరువాయి...

అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడిరచారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

## మహిళలకు క్షమాపణలు చెప్పడంలో వైసీపీకి నామోషీ ఎందుకు

**అన్నమయ్య, జూన్ 10 (నిఘా న్యూస్):**

అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మూరుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు.

## ముగిసిన కిషోర వికాసం వేసవి శిక్షణ శిబిరం



**మొవ్వ, జూన్ 10 (నిఘా న్యూస్):** మొవ్వ ప్రాజెక్టు కూచిపూడి సెక్టార్ లోని పెదపూడి-1 అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపియు ఈ. చంద్రిక మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలను వివరించారు. అలాగే కిషోర బాల బాలికలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలైన వారికి మొదటి, రెండవ బహుమతులు అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాస్తవ్య మహిళా మండలి పిసి ఉషారాణి, మహిళా పోలీస్ జె వకుళ, ఏఎన్ఎం కే బుజ్జి, ఐసిడిసి సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి, అంగన్వాడి వర్కర్స్ జి.పద్మజ, కె.జ్యోతిలక్ష్మి, సిహెచ్ నాగమణి, ఎం జ్యోతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, జూన్ 10 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కెఎల్ రెడ్డి నగర్, హెచ్‌సిఎల్ నగర్ కాలనీల్లో 64లక్షల రూపాయల తో జరిగిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఈశ్వర్, శ్రావణ్ కుమార్, రాజు, శ్రీనివాస్, మల్లయ్య, చెల్లయ్య, నర్సింగ్, కార్తిక్, రాజేష్, స్థానిక నాయకులు కుంటి కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, రఘు, శ్రీనివాస్, శంకర్, నర్సింగ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ బడి బాటలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



**హత్నూర, జూన్ 10 (నిఘా న్యూస్):** హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల చందాపూర్ లో ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ తలారి రాజేందర్ పాల్గొని గ్రామంలోని బడి ఈడూ పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు సాధన పుస్తకాలు ఇస్తుందని వాటిని సద్వినియోగ పరచుకొని విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు. పాక్స్ డైరెక్టర్ గొల్ల కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాలలో గ్రంథాలయ పుస్తకాలు క్రీడా సామాగ్రిని ఇస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులలో క్రీడలలో రాణించాలని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బక్కన్న గారి రాజమల్లారెడ్డి తల్లిదండ్రులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉదయం రాగి జావా వారానికి మూడు కోడిగుడ్లను మధ్యాహ్న భోజన పథకం అందిస్తుందన్నారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ బక్కన్న గారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తుందని గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరి చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్ అరుణ, రామచంద్రారెడ్డి, మాణిక్య రెడ్డి ,వెంకట్ రెడ్డి తలారి శ్రీశైలం, శేఖర్, మాచునూరి లింగం, జ్యోతి, ఆయమ్మ యాదమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**హత్నూర జూన్ 10 (నిఘా న్యూస్):** హత్నూర మండల బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ ప్రధాని మోదీ సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి 11 ఏళ్ల పూర్తి చేసుకున్నందున హత్నూర మండలం దౌల్తాబాద్ లో కార్యశాల నిర్వహించి ప్రధాని మోదీ పిలుపు మేరకు మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ 11 ఏళ్ల పాలన అమృతకాలమని ఎన్నో అసాధ్యం కానీ నిర్ణయాలు తీసుకున్నారని మోదీ పాలనలో ఈ దేశ ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యం గౌడ్, బిట్ల మహేష్, వరుణ్ ,హనుమంత్ రాజు కుమార్, రవి, రాకేష్, మల్లేష్ శేఖర్ కమలాకర్ రాజేష్ గణేష్ నాగరాజు శ్రీకాంత్ రమేష్, మహేష్, పాండు, సతీష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ కుంటలో గుర్రపు డెక్క

# దోమ కాటుతో పెరుగుతున్న రోగాలు

### సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కార్పొరేటర్ శాంతి

**నాచారం, జూన్ 10 (నిఘా న్యూస్):** సుమారు సంవత్సర కాలంగా నాచారం పటేల్ కుంట చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగిపోవడం వల్ల చెరువు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన దోమల సమస్యతో ప్రజలనేక అవస్థలు పడుతున్నారు అనారోగ్యం పాలవుతున్నారు. గుర్రపు డెక్క తీసేందుకు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది దీనికి కారణం గుర్రపు డెక్క తీసేందుకు ఈ చెరువులో ఎఫ్.టి.సి మెషిన్ పనిచేయకపోవడం. కార్మికులే చెరువులో దిగి గుర్రపు డెక్కను ఇదివరకు తొలగించేవారు కానీ గత కొద్ది నెలల క్రితం జిహెచ్ఎంసి లోని ఒక చెరువులో గుర్రపు డెక్క తొలగిస్తున్న కార్మికులు అకస్మాత్తుగా చెరువు లోపల మునిగిపోవడం జరిగింది అప్పటినుండి చెరువు లోపలికి ఎవరు దిగొద్దు అని కమిషనర్ ఆదేశాలు ఉండడంతో ఎటు ఏం చేయలేని పరిస్థితిలో అధికారులు అలాగే ఎంటమాలజీ సిబ్బంది వీలైనంత మేర చెరువు చుట్టూ ఉన్న గుర్రపుడెక్కడు మాత్రమే తొలగించడం జరుగుతుంది. సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహతో చెరువులో నీళ్లు పెరిగేలా చూసేందుకు చెరువులోని నీళ్లు వెళ్లే బ్రిడ్జి వద్ద ఆనకట్ట ఏర్పాటు చేయమని సూచించడం జరిగింది. ఒకసారి చెరువులో నీళ్లు పెరిగిన తర్వాత ఎఫ్ టి సి యంత్రం ద్వారా చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా పటేల్ కుంట చెరువు లోనికి వస్తున్న మురుగునీరుని చెరువు లోనికి వెళ్లకుండా చెరువు పక్క నుండి కోటి 80 లక్షల



రూపాయల వ్యయంతో సివరేజ్ డైవర్షన్ పైపులైను ఏర్పాటు చేయించడం జరిగింది ఈ పనులు కొంత మిగిలి ఉండడం వల్ల ఇవన్నీ ఇబ్బందులు వస్తున్నాయని ఆ మిగిలిన పనులు పూర్తి చేయించి చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తానని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.

### రాజకీయ పార్టీలు నడిపే...

# మీడియా నుండి నిజాలను ఆశించలేము

- కృష్ణంరాజు, కొమ్మినేని, సజ్జలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి
- మహిళలను అవమానించిన వారిని వెనకేసుకు రావడం తగదు
- రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్



**గోకవరం, జూన్ 10 (నిఘా న్యూస్):** మహిళలను కించపరిచేలా ఓ ఛానల్‌లో ప్రసారమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భరత్. అమరావతి మహిళలను అవమానించిన విశ్లేషకుడు కృష్ణంరాజుపై టీవీలో నవ్వుతూ హేళన చేసి మహిళలను కించపరిచిన కొమ్మినేని పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్ డిమాండ్ చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేనినీ సమర్థించిన వైయస్ జగన్ తీరు చూస్తుంటే మహిళలంటే జగన్ కు ఎంత అక్కసో ఏపీ మహిళలు గ్రహించారు. అంతటితో ఆగకుండా శంకర్ జాతి అని తీవ్ర విమర్శలతో ఘోరంగా అవమానపరిచి విమర్శించిన సజ్జలపై తగు చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండ్ చేశాడు. రాజకీయ పార్టీలు నడిపే మీడియా నుండి నిజాన్ని ఆశించలేమని జగన్ ప్రయోజనాల కోసమే ఆ మీడియా పనిచేస్తుందని కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదని, జగన్ తిరిగి మళ్ళీ అధికారంలోకి రావాలనే పని చేస్తుందని అలాంటి అనైతిక జర్నలిజాన్ని ఎండగట్టాలని విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని, మీడియా ముసుగులో వైకాపా అమరావతి పైన, కూటమి ప్రభుత్వం పైన విషం కక్కుతుందని, నాడు అమరావతితో పెట్టుకుని గత ప్రభుత్వం ఘోరంగా ఓడిపోయి పాతాళ లోకానికి పోయిందని. వైసీపీ పెట్టిన 'వెన్నుపోటు 'కార్యక్రమం అది బలుపు కాదు వాపు మాత్రమేనని వైసిపి గ్రహించాలని భరత్ ఎద్దేవా చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

### నేషనల్ బంజారా మిషన్ జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ డిమాండ్



**శామీర్‌పేట, జూన్ 10 (నిఘా న్యూస్):** ప్రైవేట్ విద్యాసంస్థలు వారి ఇష్టానుసారం పెద్దఎత్తున ఫీజులు వసూలు చేస్తూ మధ్య తరగతి పేద కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి విద్యా సంవత్సరంలోనూ ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, పేద విద్యార్థులకు విద్యను స్వప్నంలా మారుస్తున్నాయని రవిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, నాణ్యత తగ్గుతున్న నేపథ్యంలో, ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య అనేది ఒక హక్కు. ఇది వ్యాపార పదార్థం కాదు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విద్య అనేది సంపన్నులకే పరిమితమవుతోంది. ఇది అత్యంత దురదృష్టకరం అని రవి రాజ్ రాథోడ్ అన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక నిబంధనలు, అధికార బోర్డులు ఏర్పాటు చేసి ప్రతి పాఠశాల ఖర్చుల వివరాలను పబ్లిక్ చేయాలని ఆయన సూచించారు. అలాగే, ఫీజు నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తు కాపాడే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలని కోరారు. విద్యా రంగాన్ని వ్యాపారంగా మార్చిన పరిస్థితిని చూస్తూ ప్రభుత్వ విరోధత పెరుగుతున్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆచరణాత్మక చర్యలు తీసుకోకపోతే, విద్యా హక్కు ఒక అధునాతన కలగానే మిగిలిపోతుందని ఆయన హెచ్చరించారు.

# జూన్ 17న రజకుల ఛలో ఇందిరాపార్క్

### చిలుకానగర్‌లో కరపత్రం ఆవిష్కరించిన రజక సంఘం నేతలు



**చిలుకానగర్, జూన్ 10 (నిఘా న్యూస్):** రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు సౌదారం సుభద్రమ్మ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం మంగళవారం చిల్కానగర్ పార్కులో నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ రజక వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న జరిగే ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు రజకులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉచిత విద్యుత్ పథకం బిల్లులు వేలల్లో పేరుకుపోయాయని ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిన బిల్లు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరెంటోల్లా బెదిరింపులకు రజకులు ఇబ్బందులకు గురవుతున్నారని వీటన్నిటిని ఎదుర్కోవాలంటే ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో ప్రతి రజకుడు భాగస్వామ్యం కావాలని రజకుల హక్కుల కోసం సాధన కోసం తమ వంతు కృషిగా ముందడుగు వేయాలని ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే రజకులకు దోబీ ఘాట్ స్థలాలు కమ్యూనిటీ హాల్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం స్పందించి చేనేత,గీత సోదరులకు ఇస్తున్నట్లు పెన్షన్ 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని, రజక మహిళలపై అత్యాచారాలు అలాగే వీడీసీ లచే గ్రామ బహిష్కరణలు జరుగుతున్నందున రజకులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అంబె చక్రపాణి, ఉపాధ్యక్షురాలు,ఆర్ వరలక్ష్మి, జిల్లా కోశాధికారి సట్టు రవి, జిల్లా సహాయ కార్యదర్శి పెద్దాపురం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల ఉమా, కొల్లూరి శ్యామ్, సారయ్య, ఎం శంకరయ్య, ఏ. లింగం, పి. రవి, ఐరన్, శివ, శశికళ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జయనగర్ కాలనీలో డ్రైనేజీ పొంగు

### దుర్వాసనను భరించలేక పోతున్నామని కాలనీవాసుల గగ్గోలు



**హబ్సిగూడ, జూన్ 10 (నిఘా న్యూస్):** జలమండలి అధికారుల నిర్లక్ష్యం, హబ్సిగూడ జయనగర్ కాలనీ వాసులకు శాపంగా మారింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎన్ జి ఆర్ ఐ మెట్రో స్టేషన్ కింద డ్రైనేజీ పొంగిపొర్లుతున్న పట్టించుకోని నాధుడే కరువయ్యారు. పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగునీరు నేరుగా దిగువనున్న హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్- 6 జయనగర్ కాలనీకి పొంగిపొర్లుతూ కాలనీ మురుగు మయం అవుతుంది. గత ఏడు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య తలెత్తుతున్న జలమండలి అధికారులు ప్రతిపాదనలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్- 8 సమీపంలో అనేక హోటల్లు రెస్టారెంట్లు వెలిశాయి. వాటి నుండి వెలువడే మురుగునీరు జనవాసాలకు కేటాయించిన డ్రైనేజీ పైప్ లైన్ లో కలపడం వల్ల ఎన్జీఆర్ఐ మెట్రో స్టేషన్ వద్ద ఫ్లో అవుతూ నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. హోటల్ యజమానులకు డ్రైనేజీ మురుగునీరు కోసం ప్రత్యేకంగా స్టోరేజీలు ఏర్పాటు చేసుకోవాలని ఎన్నిసార్లు అధికారులు సూచించినప్పటికిని ప్రయోజనం లేకుండా పోయింది. గతంలో హోటల్లు ఏర్పాటు కాకముందు ఈ డ్రైనేజీ సమస్య తలెత్తేది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. మెట్రో రైల్ దిగిన ప్రయాణికులు సైతం ఆ డ్రైనేజీ మురుగునీరు నుండే నడవాల్సిన దుస్థితి నెలకొంది. జలమండలి అధికారులు స్పందించి టార్జాన్ కంపెనీ ప్రాంతంలో ఉన్న ప్రధాన డ్రైనేజీ పైప్లైన్ కు కలపాలని జయనగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, జూన్ 10 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని 161 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను 441 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల, ఐలయ్య పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, బర్ల శ్రీనివాస్, తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ టి,పిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షులు అందేం సంజీవరెడ్డి, ఏం సి డైరెక్టర్స్, ఎగ్గిడి యాదగిరి, చిలుకు కిష్టయ్య,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ నాయకులు వల్లపు ఉప్పలయ్య జట్ట, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ




**రామంతాపూర్, జూన్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి సహకారంతో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో గాంధీనగర్ రామంతాపూర్ లో ముస్లిం మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దశలవారీగా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాయత్రి, సమ్రిన్ బేగం, ఆయేషా, సుల్తానా, రజియా బేగం, తబస్సు, షబానా బేగం, ఫనా బేగం, సిద్దికాబేగం, అమీనా బేగం, ఆఫ్రీన్ బేగం, వహీదా బేగం, సలీమా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావనతోనే సంస్కారం అలవడుతుంది

### చల్ల కూలూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ఎమ్మిగనూరు, జూన్ 10 (నిఘా న్యూస్):** భక్తి ఉత్తమ సంస్కారములను కలిగిస్తుందని, సంస్కారవంతమైన సమాజం సుఖశాంతులతో జీవిస్తుందని, అందుకు ప్రతి ఒక్కరు బాల్యంనుండే భక్తి భావనలను అలవరచాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూల్లూరు గ్రామంలోని శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమానికి ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం సి.తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**అంబర్ పేట సర్కిల్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అంబర్ పేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో డిఈలు ప్రశాంతి,ప్రవీణ్ కుమార్, ఏఈలు ప్రశాంత్, మనీషా, పృథ్వి, వర్క్ ఇన్స్పెక్టర్లు నరేందర్, రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.**

– అంబర్‌పేట, జూన్ 10(నిఘా న్యూస్):



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కవిడ కుమార్, మిత్రులు, శ్రేయాభిలాషులు నరేష్ , గోపి, మహేష్, లోకేష్, తిరుపతి, వినీల్, సాయి, బన్నీ, ఆదిత్య, టిల్లు, పండు, సందీప్, ఆదర్శ్ తదితరులు కలసి శాలువాతో సత్కరించి పూలమాలను వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

– మేడిపల్లి, జూన్ 10 (నిఘా న్యూస్):



అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్‌లో ఆదివారం రాత్రి కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించి విద్యుత్ దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెలగని వీధి దీపాలను గుర్తించిన కార్పొరేటర్ అప్పటికప్పుడు జిహెచ్ఎంసి సిబ్బందితో వాటికి మరమ్మతులు చేయించారు. అలాగే కుంగిపోయిన మ్యాన్ హోల్స్ ను కార్పొరేటర్ పరిశీలించి, పరిశీలించిన వీలైనంత త్వరగా వాటికి మరమ్మతులు చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

– అంబర్‌పేట, జూన్ 10(నిఘా న్యూస్):

## మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



**నాగార్జునసాగర్, జూన్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వందరోజుల వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి పిలుపు, స్వచ్ఛతపై తొలి అడుగు అనే అంశంపై మంగళవారం నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ కమల నెహ్రూ దవాఖానలో నందికొండ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు మెడికల్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, మెప్మా ఆర్.పి లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం ఇటీవల పెంచిన బస్ టికెట్ చార్జీలను ముఖ్యంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలను 20 శాతం పెంచటాని వ్యతిరేకిస్తున్నామని, దీనివలన పేద విద్యార్థుల కుటుంబాలపైన భారం పడుతుందని అన్నారు. ఉచిత బస్ పాస్ లు కనుమరుగయ్యే అవకాశం ఉందని అవసరమైతే ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం విద్యార్థులకు కేజీ నుండి పీజీ వరకు చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని, ఆలోచనను విరామించుకోవాలి కోరారు.

## పోలీస్ స్టేషన్ స్థలాన్ని దేవాలయానికి అప్పగించండి

### ఆషాడ మాస బోనాల సమీక్షా సమావేశంలో మంత్రులకు వినతిపత్రం

### అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు



**అంబర్‌పేట, జూన్ 10(నిఘా న్యూస్):** ఆషాడ మాసం బోనాల వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖలు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, దేవస్థాన సేవాసమితి అడ్వైజర్ దుర్గా ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి కిషోర్, సభ్యుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొని మంత్రులకు వినతి పత్రాన్ని సమర్పించారు. అంబర్ పేట మహంకాళి దేవాలయం పక్కన ఉన్న పాత పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని వారు మంత్రి కొండ సురేఖకు విజ్ఞప్తి చేశారు. అలాగే బుర్జుగల్లీ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, వారికి వేరే ప్రాంతంలో స్థలం కేటాయించాలని వారు కోరారు. అలాగే అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు చెప్పారు. ప్రధానంగా ముక్రం హోటల్ వైపు సర్వీస్ రోడ్ ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, అక్కడ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వారు మంత్రిని కోరారు.

# మాటిచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ



### సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం

### కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, జూన్ 10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ చిత్రపటాలకు చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టి మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు. బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

# వరద ముంపు ప్రమాదాల నుంచి విముక్తి

### అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, జూన్ 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయి నగర్ మల్లికార్జున నగర్ కాలనీలకు ముంపు నుంచి విముక్తి లభించేలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి పేర్కొన్నారు. రెండు కాలనీలకు ముంపు, ప్రమాదాల సమస్యల పరిష్కారానికి రూ. 1.98 కోట్లతో నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు. మంగళవారం కార్పొరేటర్ రజితా రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి ఉప్పల్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ లలో విస్తృతంగా పర్యటించారు. కాలనీలలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరలోనే శేష సాయి నగర్‌లో సీసీ రోడ్లు నిర్మాణం పనులను సైతం ప్రారంభం కానున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఈ.ఈ.హరి లాల్, డి.ఈ.వెన్నెల గౌడ్, మోదుగు మోహన్ రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, సత్తి రెడ్డి, గజ్జల వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, శివ శంకర్, రాకేష్ నాయక్, విప్లవ్ రెడ్డి, అచ్చన శ్రీనివాస్, పవన్ కుమార్, సందీప్ కుమార్,కె వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, సోమ్ రెడ్డి, జగన్ రెడ్డి, జాల శ్రీనివాస్, సంపత్ రావు, బాసి రెడ్డి, రంగారెడ్డి, నాగేష్, గాలయ్య, ఓబుల్ రెడ్డి, కొండల్ రెడ్డి, సంతోష్, నారాయణ రెడ్డి, బ్రహ్మానందం, అశోక్, గోపి, నాయక్, శ్రీనివాస్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఆర్ సోషల్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశం

### వారియర్స్‌కు తన సంపూర్ణ సహకారం ఉంటుంది: నీలం మధు



**పటాన్‌చెరు, జూన్ 10 (నిఘా న్యూస్):** బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల – బోయిని దేవరాజ్, కరీంనగర్– మహేందర్, రంగారెడ్ డి– శ్రీధర్ వర్మ, భూపాలపల్లి–జోడు ప్రదీప్,మెదక్ – శేఖర్,మహబూబునగర్ – మేకల శివ,చోక్కల రాములు,గౌడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ, భిక్షపతి, ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ చోరీ కేసును ఛేదించిన పోలీసులు



**మనోహరాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** వృద్ధ మహిళను మోసం చేసి మత్తులోకి నెట్టి, బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోపిడీ చేసిన జంటను మనోహరాబాద్ పోలీసులు అరెస్టు చేసి దొంగిలించిన మొత్తం బంగారు, వెండి ఆభరణాలను స్వాదిన పరుచుకోవడం జరిగిందని డిఎస్పి నరేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.

**గతంలో నేర చరిత్ర..**

ఇద్దరు నిందితులు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నవారు. మొదటి ముద్దాయి ఆన్లైన్ గేములకు బానిస అయ్యి, ఆర్థిక సమస్యలు, అప్పుల భారం, చెడు అలవాట్ల కారణంగా ఈ నేరానికి పాల్పడగా, రెండవ నిందితురాలు అతనికి పూర్తిగా సహకరించింది. ఈనెల 7న ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నిందితులు ఇద్దరూ తుప్రాన్ నుండి బయలుదేరి తగిన అవకాశం కోసం చూస్తుండగా గజ్వేల్ బస్ స్టాండ్ వద్ద ఒంటరిగా వచ్చిన వృద్ధ మహిళను చూసి ఆమెను టార్గెట్ చేసి మాయ మాటలతో నమ్మకాన్ని కలిగించారు. అనంతరం ఆమెను గౌరారం వద్ద వదిలివేస్తామని చెప్పి, పరికిబండ గ్రామ శివారులోని కాత్యాయిని గుడి వద్దకు తీసుకెళ్లి మత్తు మందులు తాగింపజేసి, మధ్యలో లేచిన ఆమెను చంపుతామని బెదిరించి, బలవంతంగా ఆమె మెడలోని బంగారు నల్లపూసల తాడు, చెవి కమ్మలు, వెండి కాళ కడియాలను దొంగిలించి పరారయ్యారు. మంగళవారం ఇద్దరు నిందితులు ఆభరణాలను అమ్మడానికి వెల్లుతున్న సమయంలో పోలీసులు వారిని దండుపల్లి వద్ద విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా అదుపులోకి తీసుకున్నారు, విచారించగా నేరాన్ని అంగీకరించారు, దొంగిలించిన సొమ్మును పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. అతితక్కువ సమయంలో కేసును చేదించిన సిఐ.రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, సిబ్బంది గోవర్ధన్ రావ్, రాధాకృష్ణన్, బిక్షపతి లను జిల్లా ఎస్పీ అభినందించారు.



**మెదక్ జిల్లా పోలీసుల హెచ్చరిక..**

పౌరులు అపరిచితులపై నమ్మకాన్ని పెట్టవద్దని, ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ 21డివిజన్ పరిధిలో చేపట్టిన ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుమలత, సూపర్వైజర్ అఖిల్, డివిజన్ సీనియర్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి, యువ నాయకులు సాయికుమార్, కాలనీ జనరల్ సెక్రెటరీ పరుశురాములు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

– బోడుప్పల్, జూన్ 10 (నిఘా న్యూస్):

## బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఏడెల్లి బాలకృష్ణ



**అంబర్‌పేట, జూన్ 10(నిఘా న్యూస్):** బాగ్ అంబర్‌పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఏడెల్లి బాలకృష్ణ (బాలు) నియమితులయ్యారు. గతంలో భరత్ నగర్ పోలింగ్ బూత్ ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుడిగా, బిజెపి యువ మోర్చా డివిజన్ కార్యవర్గ సభ్యుడిగా, ఉపాధ్యక్షుడిగా నగర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా, డివిజన్ బీజేవైఎంగా అధ్యక్షుడిగా బాలకృష్ణ పదవి బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ డివిజన్‌తో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎన్.గౌతమ్ రావు, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్,బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగరాజు చారిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు చెక్కుల పంపిణీ



**రాజపేట, జూన్ 10 (నిఘా న్యూస్):** రాజపేట మండల కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజపేటమండల కేంద్రానికి చెందిన పేదమహిళలకు ఇందిరమ్మ ఇండ్ల చెక్కులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నమలే కేదార్ గౌడ్ ఏఎంసీ డైరెక్టర్, చిలివేరు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజా నరేష్ ఎన్ఎస్‌యుఐ, నాయకులు కందుకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి వానకు విరిగిన విద్యుత్ స్తంభాలు తెగిన వైర్లు





**లోకేశ్వరం, జూన్ 10 (నిఘా న్యూస్):** మండలంలోన సోమవారం రాత్రి గాలివానతో కురిసిన వర్షానికి జోహార్ పూర్ లెవెన్ కె.వి ఫీడర్ కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు విరిగి పడి పోవడం జరిగింది. తక్షణమే సాయి బాబా స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాలు వేసి మరమ్మతులు చేయడం జరిగింది. అనంతరం అక్కడక్కడ విద్యుత్ సరఫరా ఆగి పోవడంతో అనంతరం పలు ప్రాంతాలకు వెళ్లి తెగిన వైర్లకు కొత్త వైర్లు వేసి మరమ్మతులు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పంట పొలాలకు వెళ్లే రైతులు వర్షం పడితే బోరు డబ్బాలను విద్యుత్ వైర్లు ముట్ట వద్దని గాలివానకు వ్యవసాయ పంట పొలాల్లో గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ తెగి కింద పడితే తక్షణమే సబ్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు. గ్రామాల్లో ఇండ్లకు వెళ్ళే వైర్లు కట్ అయి ఉంటే కొత్త వైర్లు వేసుకోవాలని విద్యుత్ అధికారులకు సమాచారం అందించి గ్రామంలో విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేయాలని అన్నారు. మరమ్మతులు లోకల్ ఆపరేటర్లు పట్ట సాయిలు, పుట్టి సతీష్ తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్, జూన్ 10 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్ష రూపాయలు మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13, 27, 28వ డివిజన్‌లో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమీషనర్ శైలజ, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, దానగళ్ల యాదగిరి, చీరాల నర్సింహా, తోటకూర రజిత యాదవ్, కొత్త చందర్ గౌడ్, పులకండ్ల జంగా రెడ్డి, బొమ్మక్ కళ్యాణ్, సుమన్ నాయక్, పద్మారెడ్డి, కీసర గుట్ట బోర్డు మెంబెర్ రాపోలు పెద్ద శంకరయ్య, సీనియర్ నాయకులు నత్తి మైసయ్య, రాపోలు ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి వెంకటేష్ గౌడ్, మధు సుధన్ రెడ్డి, రాపోలు రాములు మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి జీవం పోస్తున్న మొక్కలు

**సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డా. శ్రీనివాసరావు**




**కింగ్‌కోటి, జూన్ 10 (నిఘా న్యూస్):** మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని ప్రభుత్వ పాలి క్లినిక్ ఆయుర్వేదం కింగ్ కోటి ఆసుపత్రి సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు. ఆర్. ఎం. ఓ డాక్టర్ అనిల్ తో, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు టి రాజు తో వైద్య సిబ్బందితో కలిసి హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగరంలోని ఈ. ఎన్. టి ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి మొక్కలే జీవనాధారం అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, నాటిన మొక్కలను సంరక్షించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్, యోగా శిక్షకులు నరేష్, చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం దారుణం



**వలిగొండ, జూన్ 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో వలిగొండ మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని మొండిచేయి చూపిందని విమర్శించారు. ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి 1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ అన్నారు.

## మహిళా వ్యాపారవేత్తల కోసం డైనమిక్ కలెక్టివ్ ప్రారంభం




**హైదరాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** మహిళల మార్గదర్శక సమూహం అయిన దేవి(డీఈడబ్ల్యూఐ-డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్) తమ లోగోను మంగళవారం నగరంలో ఆవిష్కరించినట్లు సలహాదారులు మడిపడిగె రాజు, వైస్ చైర్‌పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వ్యవస్థాపకులు డా.సౌమ్య కొల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ డా.నీలిమ వేముల చేత స్థాపించబడిన ఈ సంస్థ, ఎపెక్స్ చైర్‌పర్సన్ సత్యవతి ప్రసన్న మదిపడిగె (ఎంఎంఎన్-మీటింగ్ మిలియన్స్ నెట్‌వర్క్) మార్గదర్శకత్వంలో రూపు దిద్దుకుందన్నారు. వివిధ వృత్తిపరమైన, వ్యాపార నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, వృద్ధి చెందడానికి ఒక బలమైన వేదికను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ వృత్తుల నుండి వచ్చిన మహిళలందరికీ దేవి సభ్యత్వం అందుబాటులో ఉంటుందన్నారు. దేవి అధికారిక గ్రాండ్ లాంచ్ ప్రముఖుల సమక్షంలో జూన్ 27న 108 మంది వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు ఫోన్ : 9885657619, 9393393633 నంబర్‌లలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# సిపిఐ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి

- జులై 19- 20తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి



**మధిర, జూన్ 10 (నిఘా న్యూస్):** జులై 19,20 తేదీల్లో మధిరలో జరిగే సిపిఐ ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్టీసీ యూనియన్ ఆఫీసులో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జులై 19- 20 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలకు ఈ నెల 14న ఆహ్వాన సంఘ కమిటీ సమావేశం మధిర రిక్రిడేషన్ క్లబ్‌లో జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘం కమిటీ సమావేశానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహోన్నత స్థానం సంపాదించుకుంది అని అన్నారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బలహీన వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని,కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమంకోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కొమ్మినేని అరెస్ట్

**నిర్మల్ జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టుల నిరసన**




**నిర్మల్, జూన్ 10 (నిఘా న్యూస్):** సీనియర్ జర్నలిస్ట్ కొమినేని శ్రీనివాసరావుని అరెస్టు చేయడం మూమ్మాటికి ఇది రాజకీయ కక్షేన్నాని టీయూడబ్ల్యూజె జేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వేంక గారి భూమయ్య అన్నారు. మంగళవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పత్రికలపై మీడియాపై జరుగుతున్న దాడి ఇది ఏమైనా చర్యనని, జర్నలిస్టుపై అక్రమ కేసులు పెడుతూ భయాందోళన గురి చేయడం ప్రజాస్వామ్యాన్ని బంధి చేయడమే అవుతుందన్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం విశ్లేషణ చేసిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొమినేని శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రెడ్ బుక్కులు తయారు చేసుకొని అమలు చేయడం ఏమిటని, రెండు బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా సమయంలో ప్రభుత్వాలు ప్రజలకు చేసే కార్యక్రమాలపై విశ్లేషణలు చేస్తూ వివరించడం తప్పేనా అని ప్రశ్నించారు. పత్రికలలో ఛానల్ లో విశ్లేషణ చర్చ నడిపే జర్నలిస్టులకు ఆపదించడమే విచిత్రంగా ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి కొమినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్,పోశెట్టి, వేణు,జిల్లా కోశాధికారి ప్రశాంత్,సంయుక్త కార్యదర్శి జల్ద మనోజ్,రాజు,కైలాస్, జిల్లా నాయకులు రవి, పూర్ణచంద్, ప్రచార కార్యదర్శి రాజేశ్వర్ శ్రీధర్,అల్లం అశోక్,మహేష్ శివ, రామేశ్వర్,రాహుల్ గౌడ్, రంజిత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


# విజయవంతంగా ముగిసిన ఎఫ్ డీపీ

**ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న ఐఐటీ మద్రాసు, మహీంద్రా విశ్వవిద్యాలయాల ఆచార్యులు**



**పటాన్‌చెరు, జూన్ 10 (నిఘా న్యూస్):** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులో కంప్యూటర్ ఆర్గనైజేషన్, ఆర్కిటెక్చర్‌పై నిర్వహించిన వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) విజయవంతంగా ముగిసింది. స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్, కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ&డీఎస్) విభాగాలు సంయుక్తంగా ఈ ఎఫ్డీపీని హైబ్రిడ్ విధానం (ఆన్ లైన్, ఆఫ్ లైన్)లో నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాల ఆచార్యులకు తగిన మార్గ నిర్దేశనం చేశారు. ఐఐటీ మద్రాసు ప్రొఫెసర్ మధు ముత్యం, మహీంద్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ భార్గవ రాజారాం, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆలపాటి వంటి ప్రముఖ నిపుణులు (రిసోర్స్ పర్సన్లు) విస్తృత శ్రేణి అంశాలను వారికి విశదీకరించారు. వీటిలో హార్డ్ వేర్ ఫండమెంటల్స్, మెయిన్ మెమరీ ఆర్కిటెక్చర్, ఇన్ స్ట్రక్షన్-లెవల్ ప్యారలలిజం, క్యాచి మేనేజ్మెంట్, సిస్టమ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ వంటివి ఉన్నాయి. వాటిపై లోతైన అవగాహన ఏర్పడేలా అభ్యాస అనుభవాన్ని గీతం అధ్యాపకులలో వారు మెరుగుపరిచారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ శాంతి చిలుకూరి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, ఏఐ&డీఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శిరీష నేతృత్వంలో, డాక్టర్ యు.శ్రీనివాసరావు, శ్రీసౌమ్యల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమంలో గీతం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంగణాలలోని 70 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ఆయా ప్రాంగణాల మధ్య సమన్వయ సహకారాలతో పాటు విద్యాభివృద్ధిని కూడా పెంపొందించింది అనడంలో అతిశయోక్తి లేదు.

## మంత్రి అడ్లూరిని ఘనంగా స్వాగతించిన ధర్మపురి ప్రజలు



**ధర్మపురి, జూన్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ కు ధర్మారం మండలం పత్తిపాక ఎక్స్ రోడ్ వద్ద మహిళలు బొట్టుపెట్టి మంగళహారతులతో స్వాగతించగా,కాంగ్రెస్ శ్రేణులు గజమాల వేసి,డప్పు చప్పుల్లతో,మహిళలు కోలాటాలతో కాంగ్రెస్ శ్రేణులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.పత్తిపాక ఎక్స్ రోడ్ వద్ద నుండి ధర్మపురి నియోజకవర్గం వరకు ర్యాలీ నిర్వహించి మంత్రి అడ్లురికి అడుగడుగునా కాంగ్రెస్ శ్రేణులు నీరాజనలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లురి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఒక సామాన్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో మంత్రిగా అవకాశం దొరకడం పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్న అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితుల వర్గీకరణ,బీసీ కుల గణన,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల మండలాల అధ్యక్షులు,ఏఎంసీ చైర్మన్‌లు, డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు మహిళలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



**వలిగొండ, జూన్ 10(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు. గత 10ఎండ్లుగా ప్రతిపక్షంలో గ్రామాలు తిరిగినప్పుడు చాలా మంది పేదలు ఇండ్లు లేక దుర్భరమైన స్థితిలో చూసామన్నారు. గాలి వానలకు ఇండ్లు కూలిపోతే ఇండ్లపై కప్పులపై తాటిపత్రి కప్పుకొని జీవించేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద వారి కష్టాలు తెలుసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. అదేవిదంగా తెల్ల రేషన్ కార్డు దారులకు దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రజాప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంది కుటుంబ పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజా పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని, సాగునీరు కాల్వలకు నిధులు తీసుకొచ్చామని పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భూం రెడ్డికి నివాళులు అర్పించిన నేతలు

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



**కరీంనగర్, జూన్ 10 (నిఘా న్యూస్):** ఉత్తర తెలంగాణ జిల్లాల పేదలకు వైద్యసేవలందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి మరణం బాధాకరమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని భూంరెడ్డి పార్థివ దేహానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు.భూం రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ భూంరెడ్డి వరంగల్ జిల్లాలో పుట్టి వైద్య విద్యనభ్యసించి కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో సర్జన్‌గా వైద్య సేవలు అందించడానికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని, ఆయన 80 ఏళ్ల వయస్సు దాటేంత వరకు కూడా వైద్య సేవలందించిన గొప్ప వైద్యులు భూం రెడ్డి అని, అలాంటి డాక్టర్ మృతి చెందడం బాధాకరమని వెంకటరెడ్డి అన్నారు. మృతదేహానికి నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బ్రామాండ్లపెల్లి యుగేందర్,బూడిద సదాశివ, నాయకులు చెంచల మురళి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డి

**ఘనంగా సన్మానించి అభినందించిన నేతలు**



**మహేశ్వరం, జూన్ 10(నిఘా న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు జంగారెడ్డిని జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ, నవీన్ గౌడ్, నవాజ్, మల్లికార్జున్ తదితరులు కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు.

## అర్హులందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి




**ముషీరాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్‌లో అర్హులందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని సహాయ పౌర సరఫరాల అధికారిణి దీప్తి అసిస్టెంట్ సివిల్ సప్లయ్ కార్యాలయంలో కలిసి సమీక్షించారు. డివిజన్లో నమోదు చేసుకున్న నూతన మరియు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకున్న రేషన్ అందని ప్రజలు కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు,చిక్కడపల్లి బాపునగార్, వివి గిరినగర్, ఎస్,ఆర్, టి.సబర్మతి నగర్ బస్తివాసుల సమేతంగా సివిల్ సప్లయ్ కార్యాలయానికి సందర్శించి అనంతరం అధికారులతో మాట్లాడారు.అర్హుల నమోదు వివరాలను సాధ్యమైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేసి రేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, స్వర్ణలత సీనియర్ సివిల్ ఇన్స్పెక్టర్, రెహమాన్ చెకింగ్ ఇన్స్పెక్టర్, బీజేపీ నాయకులు ఆనంద్ రావు,సాయి కుమార్,రాజేందర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్

**అగ్రస్థానంలో శ్రేయ, లాహిరి**

**ముఖ్య అతిథిగా హాజరైన కె.శిల్పవల్లి**



**హైదరాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** హుస్సేన్ సాగర్ యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ పలు విభాగాల్లో తెలంగాణ, తమిళనాడు క్రీడాకారులు మంగళవారం తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సబ్-జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవగా, తెలంగాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో కొనసాగుతోంది. రవి నాయక్ పల్యా మూడో స్థానంలో ఉన్నాడు. బిగినర్స్ లైట్ ఫ్లీట్ ఓవరాల్ చాంపియన్ గ్రేసీ పోటీల్లో పాల్గొంటున్న అత్యంత చిన్న వయస్కులైన సెయిలర్స్(బిగినర్స్ లైట్ ఫ్లీట్) కోసం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి కె.శిల్పవల్లి హాజరై చిన్నారులను ఉత్తేజపరిచారు. యాట్ క్లబ్ మాజీ చాంపియన్, ప్రస్తుతం తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న మహబూబీ తుంగర, చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో పాల్గొన్న తెలంగాణ ఏకైక సెయిలర్ ప్రీతి కొంగర పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సామ మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.
– మహేశ్వరం, జూన్ 10(నిఘా న్యూస్):

## మూడు రోజులైనా చెత్తను తొలగించరా..!

**ప్రశాంత్ కాలనీ వాసుల ఆగ్రహం**



**రాజేంద్రనగర్, జూన్ 10 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో మూడు రోజులుగా చెత్తను తొలగించక పోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందని అక్కడి నివాసితులు అంటున్నారు. ఇప్పటికైనా శానిటేషన్ విభాగం అధికారులు ప్రతి రోజు చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అంటున్నారు. అసలే వర్షాకాలం,అంటూ వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉందంటున్నారు. కావున అధికారులు ప్రత్యేక చోరవ చూపాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**తూప్రాన్, జూన్ 10 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జిన్న కృష్ణ, ఉపాధ్యక్షుడు ధరావత్ బన్సీ నాయక్, సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుతలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పత్రాలను లబ్ధిదారు లకు అందించారు, పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన

**మండల విద్యాధికారి రాజిరెడ్డి**



**ముస్తాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలంలోని అన్ని అన్ని పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు అలాగే ప్రధాన ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన పథకం పై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు. డిజిటల్ టీవీ ద్వారా వీడియోల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్పీగా శ్యాంసుందర్ శర్మ వ్యవహరించారు. ఇట్టి అవగాహన సమావేశం మూడు కాంప్లెక్స్ పాఠశాలలు ముస్తాబాద్ గూడెం పోతుగల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాధా కిషన్ రావు, రాజేశ్వరి పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట కార్మికులు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల విభజన పారదర్శకంగా జరగాలి

**బిజెపి సీనియర్ నాయకులు జగన్ గౌడ్**



**మేడ్చల్, జూన్ 10(నిఘా న్యూస్):** నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట్ మున్సిపాలిటీ వార్డుల విభజనకు సంబంధించి కమిషనర్ నిత్యనందం ను బిజెపి జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎల్లంపేట్ జగన్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డుల విభజనకు సంబంధించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ గౌడ్ మాట్లాడుతూ వార్డ్ల విభజన ఒకే ప్రాంతంలో వరుస సంఖ్యలో వచ్చే టట్లు చేయాలని, అదేవిధంగా విభజన సమయంలో ఒక వార్డ్ లో సగ భాగం వేరే ప్రాంతం కలిపి వార్డ్ గా ఏర్పాటు చేసినప్పుడు వారి వారి ప్రాంత రెవెన్యూ మరియు ఇతర పర్మిషన్లు ఆయా ప్రాంతంలో జరిగే విధంగా వార్డుల విభజన జరగాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కోరుపర్తి రమేష్ ముదిరాజ్, మహేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మంగళవారం రైతు నేస్తం

- **కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**పెబ్బేరు, జూన్10 (నిఘా న్యూస్):** ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు,మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు.ఇంత మంచి కార్యక్రమాన్ని రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికకు వచ్చి సద్వినియోగం చేసుకొని పంటల సాగు పై అవగాహన పొందాలని సూచించారు. రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అందువల్ల రైతులు దొడ్డు రకం వడ్లు కాకుండా సన్న రకం వడ్లు మాత్రమే పండించాలని సూచించారు. అంతకు ముందు కంచిరావు పల్లి గ్రామంలోని మహేశ్వర ట్రేడర్స్ విత్తనాల షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ట్రేడర్ లైసెన్స్ కాపీ, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. స్టాక్ లో ఉన్న విత్తనాలను పరిశీలించి రైతులకు ఎంత ధరకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. ఎరువుల నిల్వలను సైతం పరిశీలించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవని సీడ్స్ వరి విత్తనాలు 30 కిలోల బ్యాగు ఉంటుందని, బ్యాగు కు రూ. 1200 చొప్పున అంటే కిలో రూ. 40 చొప్పున అమ్ముతున్నట్లు ట్రేడర్ వివరించారు. అనంతరం షాకాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎప్పుడూ నిర్వహించనున్నారో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వడం, గ్రామంలో టామ్ టామ్ చేయించడం జరుగుతుందని అందువల్ల భూ సమస్యలు ఉన్న రైతులు వేరే ప్రాంతాల్లో ఉన్నా బంధువులు వారికి ఫోన్ చేసి పిలిపించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత నమూనా దరఖాస్తులోనే ఇవ్వాలని, రైతులకు కాకుంటే ఫారం నింపేందుకు రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అవసరమైన వాటికి సదస్సులోనే అందరిముందు పంచనామ చేసి నోటీసులు జారి చేశాక నెల రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. మరికొన్ని అక్కడే పరిష్కారం అవుతాయన్నారు. అందువల్ల ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్డిఓ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్ నందకిశోర్, ఆర్ఐ.రాఘవేంద్ర, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి

**బాధితుడు కుమారస్వామి ఆత్మ హత్యాయత్నం**

**ఆసుపత్రిలో పరామర్శించిన డిబీఎఫ్ నేతలు**



**వరంగల్, జూన్ 10 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉర్సు ప్రాంతానికి చెందిన దళితుడైన పోలె కుమారస్వామి భూమిని కబ్జా చేసి కులం పేరుతో దూషించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడానికి కారకులైన భూకబ్జాదారులు బండి కుమారస్వామి, పులి రంజిత్ రెడ్డి తాళ్ల పద్మావతి కాలేజీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం భూ కబ్జాదారుల ఆగడాలకు తట్టుకోలేక పెట్రోల్ పోసుకొని 80 శాతం కాలిన గాయాలతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలేపాక కుమారస్వామిని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడి భూమిని భూకబ్జాదారులు కబ్జా చేయడంతో పాటు ఆయనను కులం పేరుతో దూషించి చంపుతామని బెదిరించడంతోపాటు మానసికంగా వేధించడం వలన పోలేపాక కుమార స్వామి ఆత్మహత్య ప్రయత్నానికి పూనుకున్నాడని ఆయనకు ఏదైనా జరిగితే భూకబ్జాదాలలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి కొండ సురేఖ,జిల్లా కలెక్టర్ సత్య శారద వెంటనే స్పందించి బాధితుడిని పరామర్శించాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్,ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం: డాక్టర్ గీతాంజలి



**ముస్తాబాద్, జూన్ 10(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో క్షయవ్యాధి పై డాక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలని, దగ్గు జ్వరంతో దీర్ఘకాలికంగా బాధపడితే పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ గీతాంజలి సూచించారు.ఈ సందర్భంగా టీబీ సూపర్వైజర్ మహిపాల్ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మధుమేహం, క్యాన్సర్, బిపి, పొగాకు ఎక్కువ తీసుకునే వారిలో క్షయవ్యాధి (టీబీ) బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, అలసటగా ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా తేమడ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గూడెంలో 105 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, 27 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను ల్యాబ్ కు పంపామన్నారు.30 మందికి ఎక్స్ రే, రేడియాలజీ ల్యాబ్ కు రిఫర్ చేశామని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆరు నెలల పాటు ఉచితంగా మందులు, నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకు వేయి రూపాయలు పౌష్టికాహారం కొరకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీవీ నోడల్ అధికారి చింతోజు ప్రసాద్,హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఉదయ్, ప్రవళిక, ఏఎన్ఎం భాగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ విగ్రహాలకు 250 కోట్లు అవసరమా ?

**సామాజికవేత్త కాశెట్టి కుమార్**

**హుజూరాబాద్, జూన్ 10(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర దుమారం రేగుతోంది. సామాజికవేత్త కాశెట్టి కుమార్ మంగళవారం మీడియా తో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సోనియా గాంధీ విగ్రహానికి రూ. 25 లక్షల చొప్పున మొత్తం రూ. 250 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రైవేట్ టెండర్లు పిలిచే అవకాశం ఉందని వచ్చిన వార్తలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు జీతాలు లేవని, అప్పు పుట్టలేదని ప్రభుత్వం అంటున్నప్పుడు, రూ. 250 కోట్లు ఖర్చు చేసి సోనియా గాంధీ విగ్రహాలు పెట్టడం ఎంతవరకు సమంజసం?" అని కాశెట్టి కుమార్ ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు కూడా భారీగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు.


**"బతికున్నప్పుడు విగ్రహాలా?"**

సోనియా గాంధీ బతికి ఉండగానే విగ్రహాలు ఏర్పాటు చేయడంపై కాశెట్టి కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అవసరం లేని ఖర్చు, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు బదులుగా ఆ నిధులను పేద పిల్లల స్కూళ్ల నిర్మాణానికి, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వడానికి ఉపయోగించవచ్చని కాశెట్టి కుమార్ సూచించారు. సోనియా గాంధీ విగ్రహాలకు బదులుగా సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాశెట్టి కుమార్ డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# దుర్శేడ్ పునర్విభజనపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**డీలిమిటేషన్ ప్రక్రియ శాస్త్రీయంగా జరగలేదు**

**మాజీ ఉపసర్పంచ్ సంపత్ రావు**



**కరీంనగర్‌రూరల్, జూన్ 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మూడవ డివిజన్‌కు చెందిన దుర్శేడ్ గ్రామానికి సంబంధించి డివిజన్ పునర్విభజనపై స్పష్టత లేక ప్రజల్లో అయోమయం నెలకొందని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలిసి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్శేడ్ గ్రామాన్ని మున్సిపల్ పరిధిలోకి చేర్చిన అనంతరం జరిగిన డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని పేర్కొన్నారు. డివిజన్ నెం.3 లో దుర్శేడ్, గోపాలపూర్ గ్రామాల్లోని కొన్ని గృహాలు చేర్చబడ్డప్పటికీ, దుర్శేడ్‌కు చెందిన కేవలం 5-1 నుండి 5-20 నంబర్ల గృహాలనే మాత్రమే పొందుపరిచారని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామ పరిధి 5-78/1 వరకు విస్తరించి ఉన్నదని, మిగిలిన గృహాల పరిస్థితిపై స్పష్టత లేదన్నారు. అలాగే, దుర్శేడ్-గోపాలపూర్ పోలింగ్ స్టేషన్లు 104 నుంచి 111 వరకు కలిపి చూస్తే ఓటర్ల సంఖ్య 5970 ఉండాల్సిందిగా ఉన్నా, మున్సిపల్ ముసాయిదా నోటిఫికేషన్‌లో 5037 ఓట్లే చూపించారని తెలిపారు. ఈ తేడా వల్ల 937 ఓట్లు ఏ డివిజన్లోకి చేరాయన్నది స్పష్టంగా తెలియక, డాటాలో లోపమా లేక మౌలిక తప్పిదమా అనే అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ నియమావళి ప్రకారం భౌగోళిక విభజన ఆధారంగా డివిజన్లు రూపొందించాల్సి ఉన్నా, గోపాలపూర్, దుర్శేడ్ మధ్య 100 అడుగుల స్టేట్ హైవే ఉన్నా, వీటిని ఒకే డివిజన్‌లో కలపడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. అంతేకాక గుంటూరుపల్లి గ్రామానికి ఇంతకుముందు దుర్శేడ్ పంచాయితీ ద్వారా ఇంటి పర్మిషన్లు జారీచేయడం జరిగిందని కూడా ఆయన గుర్తు చేశారు. ఇదిలాగే కొనసాగితే మౌలిక సదుపాయాల నిర్వహణ, పారిశుధ్య పనులు, విద్యుత్ ఏర్పాట్లు, అభివృద్ధి కార్యక్రమాల్లో గందరగోళం నెలకొనవచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఇప్పటికైనా అధికారులు స్పందించి, డీలిమిటేషన్ ప్రక్రియను శాస్త్రీయంగా, పారదర్శకంగా చేపట్టాలని గ్రామ ప్రజల తరపున డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**కలెక్టర్ కు టీయూడబ్ల్యుజే జిల్లా కమిటీ వినతి**



**వరంగల్, జూన్ 10 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా లోని అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఎచ్ 143 హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్ కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రసార మాధ్యమల్లో పనిచేస్తూ, అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి జర్నలిస్ట్ పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌కు వినతి పత్రం అంజేసిన వారిలో యూనియన్ జిల్లా నాయకులు పోగాకుల అశోక్, బూరం ప్రశాంత్, తాళ్లపల్లి వేణు, గోకారపు శ్యాం, చింతల సత్యనారాయణ, రాజేందర్, బుడిగే శ్రీనివాస్, సిరిమిల్ల సదానందం, సతీష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి నాణ్యమైన ఆహారం వైద్యం అందాలి

- **జాజుల జన్మదినం సందర్భంగా గాంధీ ఆసుపత్రి వద్దఅన్నదానం**
- **బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్**



**సికింద్రాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):** బీసీ విద్యార్థి సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని గాంధీ హాస్పిటల్ లో ఆవరణలో రోగులకు, రోగుల బంధువులకు అన్నదానం, బిరియాని ప్యాకెట్లు పంపిణీ చేసిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పేదలకు పెద్ద ఎత్తున బిర్యాని ప్యాకెట్లు పంపిణీ జరిగింది. హాస్పిటల్స్ వద్ద రోగులకు వారి బంధువులకు కనీస వసతులు లేవని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. 30సంవత్సరాలుగా బీసీల హక్కుల గురించి నిస్వార్థం పోరాటం చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వ హిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తామని విక్రమ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి బీసీ యువజన సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు నరేష్ ప్రజాపతి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజేందర్ మాదేశి, ఇంద్రం రజక,భార్గవ గౌడ్,వంశీ, కాలేరు రంజిత్, వెంకటేష్ గౌడ్, గౌతం ప్రజాపతి, శ్రీకాంత్, భరత్ కుమార్ పెద్ద ఎత్తున విద్యార్థి యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపాక గ్రామంలో బడిబాట

**ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు**



**అశ్వారావుపేట, జూన్ 10 (నిఘా న్యూస్):** బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ అశ్వారావుపేట మండలం,ఆసుపాక గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం మండల్ పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఎచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో బడిబాట కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే కలిగే ప్రయోజనాలను వివరించారు. తెలంగాణా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో ఖర్చు చేస్తుందని అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అమ్మ దర్శ పాఠశాల కమిటీల ద్వారా అవసరమైన సదుపాయాలను విద్యార్థులకు అందిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస రావు, ఆర్.రాంప్రసాద్, కే.నాగలక్ష్మి, కే.రాజేశ్వరి, వి.రమాదేవి, ఎస్.లక్ష్మీ, బి.సాల్మన్ రాజు, వి.ఫణి కుమారి తదితరులు పాల్గొన్నారు..

## మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండాలి

**నూతన సంఘాలను ఏర్పాటు చేయాలి**

**జాగీర్ కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, జూన్ 10 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి మహిళల స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండాలని, అందుకు నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని జాగీర్ కమిషనర్ శరత్ చంద్ర అధికారులకు సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం కమీషనర్ బి.శరత్ చంద్ర, నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు ఆర్థిక పరిపుష్టి మహిళ సాధికారతను సాధించుటకు ప్రభుత్వ అదేశముల మేరకు సూచనలు, సలహాలు అవసరమగు సహాయం అందించుటకు ఎల్లపుడు ముందు ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ పర్వతాల, టీఎంసీ ఎస్.శ్రీలత, సెక్షన్ అసిస్టెంట్ సూర్యప్రకాష్, ఆర్పీలు, ఎస్.హెచ్.జీ సభ్యులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వృత్తి జర్నలిజం

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**శామీర్‌పేట/ కలెక్టరేట్, జూన్ 10 (నిఘా న్యూస్):** మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకు పాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లిలోని మీడియా అకాడమీలో నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పాత్రికేయులు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని నిజాయితీ పారదర్శకతతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు విధులు నిర్వహించాలని అన్నారు. నూతన టెక్నాలజీని వినియోగించుకుని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని అన్నారు. పత్రికా రంగంలో వచ్చిన నూతన చట్టాలపై చైర్మన్ పాత్రికేయులకు అవగాహన కల్పించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల తమ వంతు బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అభివృద్ధి పురోగతిపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రస్తుతము 70 శాతం జిహెచ్ఎంసి పరిధిలోకి మారడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు ధాన్యం కొనుగోలు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం, సన్న బియ్యం పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయని పథకాల పురోగతిపై వివరణ ఇచ్చారు అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు చైర్మన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శిక్షణ తరగతులను బోధించారు.

# బస్తీ దవాఖాన సేవలపై సమీక్ష

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి.ఉమా గౌరి



**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 10 (నిఘా న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి. ఉమా గౌరి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని హబ్సిగూడలో ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా డా.సి. ఉమా గౌరీ ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారికి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. దోమల వల్ల వ్యాపించే జ్వరాల నివారణకు జిఎచ్ఎంసి శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# నకిలీ విత్తనాలు పురుగు మందులపై సమాచారం ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, జూన్ 10 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై పరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడంతో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# కార్పొరేటర్ అండతో జలమండలి అక్రమ కనెక్షన్లు

### మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్

**మల్లాపూర్, జూన్ 10(నిఘా న్యూస్):** మల్లాపూర్ 5వ డివిజన్ లో అక్రమాలకు అడ్డాగా మారిందని మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆరోపించారు. జలమండలి అధికారులు, స్థానిక కార్పొరేటర్ అండదండలతో అక్రమ డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్లు రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లాపూర్ ఓల్డ్ విలేజీలో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ కు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్లు జలమండలి జిఎం సంతోష్ కుమార్ దగ్గరుండి ఇచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తిరుమల అపార్ట్మెంట్స్ ఇండస్ట్రీ వాటర్ కనక్షన్స్ ను డీజీఎం సతీష్ చేతుల మీదగా ఇచ్చారని సాయికిరణ్ గౌడ్ ఆరోపించారు. అపార్ట్మెంట్ కు ఇంతవరకు నోటీసులు ఇవ్వలేదని ఏఈ శ్రీ రాజ్ మల్లాపూర్ కార్పొరేటర్ అండదండలతో చెలరేగిపోతున్నారని ఆరోపించారు. అక్రమంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ లకు విచ్చలవిడిగా డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్ ఇస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# దొంగతనాలపై అవగాహన కల్పించిన పోలీసులు



**నారాయణపేట, జూన్ 10 (నిఘా న్యూస్):** నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నారాయణపేట బస్టాండ్, బ్యాంకుల వద్ద ఉన్న ప్రజలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బస్టాండ్ లో ప్రయాణికులు బస్సులు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తగా ఉంటూ తమ విలువైన బంగారు వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఏమరపాటు ఉండరాదని సూచించారు. బ్యాంకులలో, ఏటీఎంలో ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమర పాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు.

# మెట్రో విస్తరణపై వేగవంతంగా నిర్ణయాలు



**శామీర్‌పేట, జూన్ 10 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మెట్రో విస్తరణపై రేవంత్ సర్కార్ ఫోకస్ పెట్టింది. మెట్రో విస్తరణకు 'ఏ' భాగంలో 76.4 కి.మీ.(రూ.24,269 కోట్లు) కేంద్ర పరిశీలనలో ఉండగా.. 'బి' భాగంలో 86.1 కి.మీ. (రూ.19,579 కోట్లు) డీపీఆర్‌లకు రేపు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం పొందే అవకాశం ఉంది. ఇందులో జేబీఎస్ – శామీర్‌పేట, జేబీఎస్ – మేడ్చల్, శంషాబాద్ విమానాశ్రయం – ఫోర్త్ సిటీ మార్గాలు ఉన్నాయి. ఈ విస్తరణతో ట్రాఫిక్ తగ్గి, ప్రజా రవాణా బలోపేతం అవుతుంది. హైదరాబాద్ మెట్రోకు నగర ప్రజల నుండి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే నడుస్తున్న కారిడార్లలో నిత్యం లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. సగటున రోజుకు 4.5 లక్షల మందికి పైగా ప్రయాణికులు మెట్రో సేవలను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికుల డిమాండ్ దృష్ట్యా.. నగరంలోని మిగతా ప్రాంతాలకు మెట్రోను విస్తరించేందుకు సిద్ధమయ్యారు. అందుకు హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రెండో దశ విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ రద్దీ మరింత తగ్గి ప్రజా రవాణా వ్యవస్థ గణనీయంగా బలోపేతం అవుతుందని అంచనా. మెట్రో రెండో దశను రెండు భాగాలుగా ప్రతిపాదించారు. 'ఏ' భాగంలో ఐదు మార్గాల్లో మొత్తం 76.4 కి.మీ. దూరం ప్రతిపాదించగా... అంచనా వ్యయం రూ.24,269 కోట్లు. ఈ డీపీఆర్‌లు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. 'బి' భాగంలో మూడు కొత్త కారిడార్లలో 86.1 కి.మీ. దూరం ప్రతిపాదించారు. దీనికి అంచనా వ్యయం రూ.19,579 కోట్లు. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత ఈ డీపీఆర్‌లు కేంద్ర ప్రభుత్వానికి చేరతాయి. 'బి' భాగం ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ప్రాజెక్టుగా చేపట్టనున్నారు. 'బి' భాగం సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు (డి పి అర్ లు) రేపు జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదించబడే అవకాశం ఉంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్ ఏ ఎం ఎల్) ఇందులోని మూడు మార్గాలకు సంబంధించిన డి పి అర్ లను రూపొందించి గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. రెండో దశ 'బి' భాగంలో ప్రజా రవాణాను మెరుగుపరిచేందుకు కీలక మార్గాలను ప్రతిపాదించారు. జేబీఎస్ – శామీర్‌పేట మధ్య 22 కి.మీ. పొడవున నిర్మించే ఈ మార్గంలో మొత్తం 14 స్టేషన్లు ఉండనున్నాయి. జేబీఎస్– మేడ్చల్ మధ్య 24.5 కి.మీ. పొడవున నిర్మించే మరో మార్గంలో 18 స్టేషన్లు ప్రతిపాదించారు. 39.6 కి.మీ. పొడవున శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్‌సిటీకి మెట్రోను సైతం ఈ దశలోనే ప్రతిపాదించారు. మెట్రో అధికారుల అభిప్రాయం ప్రకారం.. జేబీఎస్– శామీర్‌పేట, జేబీఎస్– మేడ్చల్ మార్గాలు ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ప్రజా రవాణాను గణనీయంగా మెరుగుపరుస్తాయి.

# హనుమకొండ మెటర్నటీ ఆసుపత్రిలో సౌకర్యాలపై సమీక్ష



**వరంగల్, జూన్ 10 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా కేంద్రంలోని 150 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో మంగళవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరగింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమీక్షలో దవాఖాన అభివృద్ధి, వసతుల పెంపుదల, సిబ్బంది వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. సమీక్షకు ముందు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో వివిధ విభాగాలను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న ప్రహరీ గోడలను పరిశీలించి నూతన ప్రహరీ నిర్మాణం త్వరగా చేపట్టాలని సూచించారు. నిరుపయోగంగా మారిన పురాతన భవనాలను తొలగించాలని సూచించారు. ఓ పి సందర్శించి, రోగుల నమోదు ఇన్,అవుట్ పత్రాలు పరిశీలించారు. రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు పొందారు. ప్రసూతి వార్డు, మెడికల్ స్టోర్, ఇతర కీలక విభాగాలు నిశితంగా పరిశీలించారు. అనంతరం సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవల స్థితిగతులు. రోగులకు అవసరమైన అదనపు వసతులు. వైద్య సిబ్బంది పౌర అవసరాలకు తగినట్లుగా ఉండేలా మార్పులు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన పెంచే ప్రచార కార్యక్రమాలు, ఆశా కార్యకర్తల వాడకంతో గ్రామీణ ప్రజలకు సేవలు అందించాలన్న దిశగా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ మెటర్నిటీ హాస్పిటల్‌కు ఎంతో చరిత్ర ఉంది. అనేక పేద ప్రజలకు ఇది వెలకట్టలేని వైద్య సేవలను అందిస్తోంది. ఈ హాస్పిటల్‌ను హెరిటేజ్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోంది. ఆసుపత్రికి కావాల్సిన నిధులను త్వరలో ప్రతినిధులందరం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి.ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో రెడ్ క్రాస్ ఈసీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ అప్పయ్య, ఆసుపత్రి వైద్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో నఖిలీ విత్తనాల అమ్మకాలకు తావు లేదు

### సొమ్ముకు ఆశ పడి అమ్మితే జైలు తప్పదు




**సంగారెడ్డి, జూన్ 10(నిఘా న్యూస్):** జిల్లాలో నకిలీ విత్తనాల అమ్మకాలకు తావు లేదని ఏవరైనా విత్తన డీల్లరు అమ్మిన జైలు పంపడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ హేచ్చరించారు. మంగవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జాతీయ నూనె గింజల పథకం కింద సోయాబీన్ సాగుకు సంబంధించి ముఖ్యమైన అంశాల పై నిర్ణయం తీసుకున్నారు. మొగడంపల్లి, కోహీర్, నారాయణఖేడ్, కంగ్టి మండలాల్లో 2500ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని జిల్లా స్థాయి కమిటీ తీర్మానించిందన్నారు.. ఈ పథకాన్ని ఎఫ్‌పివో ల (కృషి ఉత్పత్తిదారుల సంస్థలు) ద్వారా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా, ప్రతి ఏ ఇ వో క్లస్టర్‌కి 25 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు. అవసరమైన సబ్సిడీలను సరైన సమయంలో అందించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు తప్పనిసరిగా విత్తన చట్టం, ఎరువుల చట్టం, పురుగు మందుల చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలని, తప్పకుండా రశీదులు ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లు రుజువైతే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అదనపు ఎస్పీ సంజీవరావు మాట్లాడుతూ డీలర్లు గరిష్ఠ ధరలు మించి ఎరువులు, విత్తనాలు విక్రయించకూడదని అన్నారు. దళారులు బట్ట సంచుల్లో లూజు ప్యాకెట్లు అమ్మినట్లు గుర్తిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రైతులు అలాంటి అక్రమాల గురించి వెంటనే వ్యవసాయ అధికారులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని కోరారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విత్తన చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే డీలర్ల లైసెన్సులు తక్షణమే రద్దు చేయబడతాయని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ టీములు జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. ఇవి ప్రతిరోజూ డీలర్ షాపులు, గోదాములపై తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ఎరువులు, విత్తనాలపై కృత్రిమ కొరత సృష్టించవద్దని డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**తాడిపత్రి, జూన్ 10 (నిఘా న్యూస్):** తాడిపత్రి పట్టణంలో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలను బాలకృష్ణ సంఘం ప్రెసిడెంట్ సి.రంగనాయకులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా రంగనాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తాడిపత్రి పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు రంగనాయకులు అఖండ 2సినిమాలోని డైలాగు చెప్పి వారు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బాలకృష్ణ అభిమానులు జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు సి. రంగనాయకులు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి లక్ష్మిరెడ్డి, కోశాధికారి వెంకటరమణ, ఉప కార్యదర్శి నాగిరెడ్డి, ఆర్గనైజర్ చలమారెడ్డి, చల్లవారిపల్లె జనార్ధన్ నాయుడు, కరస్పాండెంట్ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు రాముడు, చిన్న రాముడు, అబ్దుల్ రసూల్, బుజ్జి, బాబు, అవినాష్, నాయుడు, రామకృష్ణ, సుమో రెడ్డి, నాగరాజు, భాష ఇంకా తదితర బాలకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీళ్ల నొప్పులతో అప్రమత్తం : డాక్టర్ పద్మ




**గోల్కొండ, జూన్ 10 (నిఘా న్యూస్):** ఆరోగ్య నియమావళి పాటిస్తూ, సూర్యరశ్మిని అస్వాదించడంతో ఎముకలలో పటుత్వం బలపడుతుందని డాక్టర్ పద్మ వెల్లడించారు. నగరంలోని గోల్కొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పద్మ అనారోగ్యంతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు వైద్య సేవలు అందించారు. వివిధ అనారోగ్య సమస్యలతో సందర్శించిన ప్రజలకు ఆరోగ్యము అనుసరించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీళ్ల నొప్పులకు, ఎముకల అరుగుదలకు కారణాలు తెలిపారు. ప్రధానంగా సూర్య రష్మీ ప్రభావానికి ప్రభావితం కాకపోవడం, చికెన్ గున్యా, డెంగ్యూ జ్వరాలకు గురికావడం, పోషకాహార లోపం, స్త్రీలలో రుతుక్రమం ఆగిపోవడం వలన, అధిక బరువు సైతం ఒక కారణం అన్నారు. జన్యుపరంగా, తదితర కారణాలు తెలిపారు. అదేవిధంగా లక్షణాలను పేర్కొన్నారు. కీళ్లలో నొప్పులు, నడవడానికి ఆయాసం తదితర లక్షణాలు తెలిపారు. ఆరోగ్య నియమావళి లో భాగంగా ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఉదయించే సూర్యరశ్మిని కనీసం గంట పాటు ఆస్వాదించడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. డాక్టర్ల సూచనల ప్రకారం అవసరం ఉన్నవారు, అవసరం మేరకు డి. విటమిన్ మాత్రలు వాడాలని పేర్కొన్నారు. ప్రతిరోజు పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సమతుల్యంగా భుజించాలని సూచించారు. జీవన శైలిలో మార్పు చేసుకోవడం తప్పనిసరి అని వెల్లడించారు.

# నేతాజీనగర్ పాఠశాలలో స్వచ్ఛ భారత్



**రాజేంద్రనగర్, జూన్ 10(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నవయువ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ ఆధ్వర్యంలో ఒక బృహత్తర పరిశుభ్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పనికిరాని వస్తువులు, వ్యర్థాలను తొలగించడంతో గ్రౌండ్ విశాలంగా, శుభ్రంగా మారి, విద్యార్థుల క్రీడలకు అనుకూలంగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ నవయువ యూత్ క్లబ్,సభ్యుల చొరవకు,మా పాఠశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.వారి నిస్వార్థ సేవతో మా పాఠశాల ఆవరణ చాలా పరిశుభ్రంగా మారిందని కొనియాడారు. అయితే, పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలను ఆమె తీవ్ర ఆవేదనతో ప్రస్తావించారు. మా పాఠశాలలో బోర్ (తాగునీటి సౌకర్యం)సరైన బాత్రూమ్‌లు లేకపోవడం విద్యార్థుల ప్రాథమిక హక్కులను కాలరాస్తోందన్నారు. దీనికి తోడు, బయటి డ్రైనేజీ నీరు తరచుగా పాఠశాల లోపలికి ప్రవేశించడం, హ్యాండ్‌వాష్ వద్ద కులాయిలు లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థుల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.ఈ కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయుడు మహేశ్వర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించగలరు. ఈ లోపాలను సరిదిద్దడానికి దాతలు ముందుకు రావాలని కోరుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ తమ క్లబ్ యువతను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పును తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందాని తెలిపారు.నేతాజీ నగర్ పాఠశాల అభివృద్ధికి మా వంతు కృషి చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉఅంటామని అన్నారు.స్థానిక నాయకులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఈ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి



**వలిగొండ జూన్ 10(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యా వ్యాపార ప్రైవేట్ విద్యాసంస్థలు యూనిఫామ్, బుక్స్, బెల్ట్, టై, అని చెప్పి అడ్మిషన్స్ కోసం తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇలాంటివి జరగకుండా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిచో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లాలోనే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.

## వివాదాలు పెంచుకుంటే జీవిత కాలం కొనసాగు తాయి



- జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, జూన్ 10 (నిఘా న్యూస్):** జూన్ 14వ తేదీన జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవితకాలం కొనసాగు తాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసి పోతాయని రాజీమార్గమే రాజమార్గమని అన్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14వ తారీఖున నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరు కావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

## బ్యాంక్ అకౌంట్లో అడ్రస్ తప్పని

### నాలుగు లక్షలు స్వాహా



**ముషీరాబాద్, 10 జూన్ (నిఘా న్యూస్):** ఓ వ్యక్తి కి ఫోన్ కాల్ వచ్చింది నేను మీ బ్యాంక్ అకౌంట్ హెడ్ ఆఫీస్ నుండి ఫోన్ చేస్తున్నానని ముషీరాబాద్ నియోజక వర్గంలోని రాంనగర్ నివాసి (55)కి ఐతే స్పందించిన సదరు వ్యక్తి సైబర్ క్రైమ్ అని తెలియక నాలుగు లక్షలు మోసపోయాడు. వివరాల్లోకి వెళ్తే హైద్రాబాద్ సైబర్ క్రైమ్ ఎసిపి శివమారుతీ తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ నియోజక వర్గంలోని ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఎస్ బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్ పేరుతో సైబర్ క్రైమ్ స్కామర్ నుండి ఫోన్ కాల్ వచ్చింది. మీ అకౌంట్ కు లింక్ అయిన వివరాలు తప్పుగా ఉన్నాయని దానిని సరిచేసుకోవాలని నమ్మించాడు. అనంతరం డేట్ ఆఫ్ బర్త్, అడ్రస్ ప్రూఫ్ల వివరాలు తెలుసుకున్నాడు తదుపరిగా అతని ఫోన్ నంబర్ కు ఏపీకే ఫైల్ పంపి దానిని ఓపెన్ చేయమని కోరగా సదరు అకౌంట్ హోల్డర్ వ్యక్తి అకౌంట్ కి ఎలాంటి ఓటీపీ నీ అడుగుట లేదు కదా అని నమ్మి స్కామర్ చెప్పిన విధంగా ఆ ఫైల్ ను ఓపెన్ చేసాడు అంతే ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది. కాసేపటికి తిరిగి ఫోన్ ఆన్ చేయగానే తన అకౌంట్ నుండి నాలుగు లక్షలు డెబిట్ అయినట్లు బ్యాంక్ అకౌంట్ నుండి మెసేజ్ వచ్చింది. దీంతో తాను మోసపోయానని గుర్తించి సైబర్ క్రైమ్‌ను ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలియజేశారు.

# ప్రతి విద్యార్థికి ఓ లక్ష్యం ఉండాలి

- విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలనుకుని, అయ్యాను
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఐపీఎస్‌కు ఎంపికయ్యాను
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్..
- ప్రతిభకు పట్టాభిషేకం చేయడం నా పూర్వజన్మ సుకృతం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 450మంది విద్యార్థులకు 9లక్షల రూపాయల నగదు బహుమతి పంపిణీ



**పటాన్‌చెరు, జూన్ 10 (నిఘా న్యూస్):** విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని, లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతో పాటు నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించా లనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికా బద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని, దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్ వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.


# కిస్మత్‌పూర్‌లో ముగిసిన కర్రసాము శిక్షణ

### 180మంది శిక్షణ పొందిన చిన్నారులు



**రాజేంద్రనగర్, జూన్ 10(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కిస్మత్పూర్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వేసవి కాలాన్ని పురస్కరించుకొని చిన్నారులకు కర్రసాము శిక్షణ తరగతులను నిర్వహించారు. దాదాపు 45 రోజులపాటు కోచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో, ఈ కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు,ఈ శిక్షణ తరగతుల్లో మొత్తం 180 మంది చిన్నారులు శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారికి ద్వారా ఫౌండేషన్ ఫౌండర్ నిరుడు పవన్ సాయి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథులుగా హిందువాహిని ప్రాంత సంఘటన మంత్రి, యాదిరెడ్డి, ప్రాంత సామాజిక సమరసత ప్రముఖ్ వీరేశలింగం,నగర్ కార్యవాహ్ ఎర్నాగుల శ్రీనివాస్, సామాజిక సేవ నాయకులు సరస్వతి విద్యాపీఠం పాఠశాల అధ్యక్షులు గొకరి అర్జున్ గౌడ్, పాల్గొని సర్టిఫికెట్ లను ప్రదానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కర్ర సాము తమను తాము రక్షించుకోవడానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. 45 రోజుల పాటు ఉచితంగా కర్రసాము శిక్షణ చేపట్టడం సంతోషంగా ఉందని నిర్వాహకులు ద్వారా ఫౌండేషన్ ఫౌండర్ నిరుడు పవన్ సాయి ని, కోచ్ రవియాదవ్ ను అభినందించారు.

విద్యార్థుల ప్రదర్శించిన కర్రసాము విశేషంగా ఆకట్టుకుంది. చిన్న పిల్లల నుండి పెద్ద వారు సైతం, ఈ కర్ర సాము శిక్షణలో పాల్గొని ప్రదర్శించారు. వచ్చే వేసవిలో కూడ కర్ర సాము శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ద్వారా ఫౌండేషన్ ఫౌండర్ నిరుడు పవన్ సాయి పేర్కొన్నారు.



మైసి గండి ఆలయంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ తో పాటు పలువురు నేతలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
– సికింద్రాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):



తలసాని సోదరుడు శంకర్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం తుర్కపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తలసాని శంకర్ యాదవ్ సోదరుడు సనత్ నగర్ శాసన సభ్యులు శ్రీనివాస్ యాదవ్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,యాదవ సంఘం నాయకుడు వేణుగోపాల్ ,తలసాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
– సికింద్రాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):



పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయనను కలిసి సన్మానించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల కంటే సామాజిక సేవలోనే బాలకృష్ణ సంతృప్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు.
– హైదరాబాద్, జూన్ 10 (నిఘా న్యూస్):



బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 2,3,5, 6, 7,13,14వ డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు చేయను, ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్. జాగీర్ మాజీ పాలకవర్గం, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ శరత్ చంద్ర కోరారు.
– రాజేంద్రనగర్, జూన్ 10(నిఘా న్యూస్):

# పిసిసి కార్యవర్గంలో విహెచ్ వర్గానికి మొండి చేయి

### జాబితాలో తమ పేర్లు కనిపించక తీవ్ర నిరాశకు గురైన కాంగ్రెస్ సీనియర్లు

**అంబర్‌పేట, జూన్ 10(నిఘా న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి సోమవారం రాత్రి ప్రకటించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గంలో అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు వర్గానికి ప్రాతినిధ్యం కరువైంది. 27మంది ఉపాధ్య క్షులు, 69మంది ప్రధాన కార్యదర్శుల పేర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఇందులో వీహెచ్ అనుచరులు ఒక్కరికి కూడా పదవి దక్కలేదు. గత కార్యవర్గంలో పదవుల్లో పొందిన నేతలకు సైతం ఈ కమిటీలో చోటు దక్కలేదు. దీంతో ఎంతోకాలంగా పదవుల కోసం ఎదురుచూస్తున్న నియోజకవర్గానికి చెందిన నేతలు తీవ్ర నిరాశకు గురయ్యారు. రాష్ట్ర కమిటీలో ఎలాగైనా తమకు పదవి వస్తుందని ఆశప డిన వారు తీవ్ర నిరాశకు గురయ్యారు. నియోజక వర్గానికి పెద్ద దిక్కైన వీహెచ్ తమ పేర్లను సిఫారసు చేశారని సంతోషంతో ఉన్న నాయకులు ఈ జాబి తాను చూసీ కంగుతిన్నారు. చాంతాడంతా ఉన్న జాబితాలో తమ పేరు ఎక్కడ ఉందోనని వెతికినా నేతలకు వారి పేర్లు కనిపించక పోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. తాము అడిగింది ఎమ్మెల్యే పదవో కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవి కాదని, కేవలం పార్టీ పదవి అడిగామని, అది కూడా రాకపోతే ఎలా అంటూ సదరు నేతలు తమ ఆవేదనను వెళ్లగ క్కుతున్నారు. ఇదిలా ఉండగా వీహెచ్ కాకుండా వేరే విధంగా సిఫారసు చేసుకున్న ముగ్గురికి ఈ కమిటీలో చోటుదక్కడం విశేషం.

గతంలో నియమించిన టీపీసీసీ కమిటీలో ముగ్గురు నేతలకు పదవులు లభించాయి. ఈసారి తమకు పదోన్నతి లభిస్తుందని వారు ఎంతో ఆశతో ఎదురు చూశారు. అయితే పదోన్నతి మాట దేవు డెరుగు జాబితాలో వారి పేర్లు ఎక్కడ కనిపించలేదు. ఇదిలా ఉండగా ఇదే అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో నివాస ముండే కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మధు సత్యం గౌడ్కు రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శి పదవివరిం చింది. ఆయన గాంధీభవన్ లెవెల్లో సిఫారసు చేసుకొని పదవి దక్కించుకున్నట్లు తెలుస్తుంది. అలాగే బర్కత్ పురాకు చెందిన నవాబ్ ముజాహిద్ ఆలంఖాన్‌కు ఉపాధ్యక్ష పదవి లభించింది. ఆయనకు పదవి సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లభించినట్లు సమాచారం. నల్లకుంట డివిజన్ టీఆర్టీ క్వార్టర్స్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆడమ్ రాజ్ కు ప్రధాన కార్యదర్శి పదవి లభించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆశీస్సులతో ఆయనకు ఈ పదవి లభించినట్లు తెలిసింది.



ఇదిలా ఉండగా వీహెచ్ తన అనుచరుల లిస్టు ఇచ్చారా ఇవ్వలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర కమిటీలో పదవుల కోసం వి.హను మంతరావు తన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుల పేర్లతో కూడిన లిస్టును విహెచ్ ఇచ్చారా లేదా అనే అనుమానాన్ని ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

ఒకవేళ పేర్లు ఇస్తే ఎందుకు కమిటీలో చోటు దక్కలేదని నేతలు ఒకరికొకరు చర్చించుకుం టున్నారు. ఎంత మంది పేర్లు ఇచ్చారు. అసలు లిస్టు పంపించారా ఈ జాబితాలో లేకుంటే తర్వాత వచ్చే కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెల్ (డిపార్ట్మెంట్)లలో వస్తాయా ఆ జాబితాలో చోటు కల్పిస్తారా ఇలా అనేక రకాలుగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడు కుంటున్నారు. పైకి ఏమీ చెప్పలేకపోతున్నారు. లోపల అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. ఎందుకంటే పక్క నియోజక వర్గాలలో పార్టీ సీనియర్ నాయకులకు పదవులు దక్కాయి. గత కమిటీలో ఉన్న వారితో పాటు ఇంకా అదనంగా నాయకులకు పోస్టులు వచ్చాయి. అంబర్ పేట నియోజకవర్గానికి ఎందుకు ఈ పరిస్థితి దాపురించిందంటూ నేతలు లోలోన మదన పడుతున్నారు.

# డ్రైవర్‌గా తొలగించారని వృద్ధ దంపతుల హత్య

- జనచైతన్య డబుల్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు
- మీడియాకు వివరాలను వెల్లడించిన డీసీపీ చింతమనేని
- సిసిఎస్, ఎస్వోటి, లా అండ్ ఆర్డర్, పోలీసులను అభినంధించిన సైబరాబాద్ సిపి

**రాజేంద్రనగర్, జూన్ 10(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనచైతన్య ఫేజ్–2 లో వృద్ధ దంపతులను అతి దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి,ఒక కత్తి రెండు సెల్ ఫోన్లు, స్కూటీ, బురఖా, బూట్లు, బ్లాక్ బ్యాగ్,ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలను, డీసీపీ తన కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. ఫలక్‌నుమా పాతబస్తికి చెందిన,వృత్తి రీత్యా, డ్రైవర్, అయిన, మహమ్మద్ షకీల్ సల్మాన్, (33) మెదక్ టౌన్,రషీద్ కాలనీకి చెందిన డ్రైవర్,మహ్మద్ ముజీబుద్దీన్, (25) డ్రైవర్. ఇద్దరి కలసి వృద్ధ దంపతులను దారుణంగా కత్తితో పోడిచి హత్య చేసారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అయిన, షేక్ అబ్దుల్లా అబ్దుల్ హమీద్,తన భార్య, రిటైర్డ్ లెక్చరర్, ఉమ్మతూర్ రఫాయి రిజ్వానా, హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లో నివసించారు. వీరికి ఉప్పర్‌పల్లిలోని జన చైతన్య కాలనీ ఫేజ్–IIలో అర్బిజ్ రెసిడెన్సీ ఉంది. 40 రోజుల క్రితం, అర్బిజ్ రెసిడెన్సీలోని ఫ్లాట్ నంబర్ 502 కిలో వచ్చారు. గతంలో మహమ్మద్ షకీల్ సల్మాన్,(33) వీరి వద్ద డ్రైవర్‌గా దాదాపు 2 సంవత్సరాలు పనిచేశాడు. మృతుడు తన పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసేవాడు,8 నెలల క్రితం,డ్రైవర్ ఉద్యోగం నుండి తొలగించాడు. ఆ వ్యక్తి నిరుద్యోగిగా మారడమే కాకుండా అవమానంగా భావించి,ఎలాగైనా ఇద్దరినీ తుదిముట్టించాలని పథకం పన్నాడు. ఏ, 2 గా ఉన్న,మహ్మద్ ముజీబుద్దీన్,ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని హైదరాబాద్‌కు వచ్చాడు. ఏ–1 గా ఉన్న, తన వ్యక్తిగత అవసరాలకోసం ఏ–2 నుండి రూ.37, వేలు రుణాన్ని అప్పుగా తీసుకుని తిరిగి ఇవ్వలేదు. ఇద్దరు కలసి, ఒక ప్రణాళిక గురించి చర్చించాడు. మరణించిన వ్యక్తి నుండి తనకు రావాల్సిన డబ్బును ఎలాగైనా వసూలు చేయాలని, ముందుగా రచ్చించుకున్న పథకం ప్రకారం, నాలుగవ తేదీన హైదరాబాద్, రెడ్ హిల్స్‌లోని మృతుడి నివాసాన్ని సందర్శించారు. కానీ వారు ఉప్పరపల్లి లోని,జనచైతన్య కాలనీ ఫేజ్–IIలో నివసిస్తున్నారని తెలుసుకున్నారు. ఆ రాత్రి వారు అర్బిజ్ రెసిడెన్సీకి వెళ్లారు. ఇక్కడే ఉంటున్నట్టు తెలుసుకున్నారు. తిరిగి,5 వ తేదీన, ఒకరు బురా? ధరించి, మరొకరు ముసుగు ధరించి దాదాపు 5గంటల సమయంలో అపార్ట్‌మెంట్‌కు తిరిగి వచ్చి వాచ్‌మెన్ రాజేష్ థాపాను సంప్రదించి,మాజీ వాచ్‌మెన్ అయిన "అలీ"తమను కలవడానికి వచ్చాడని,వృద్ధ దంపతులకు తెలియజేయమని అడిగారు. వారు ఫ్లాట్ కు పంపించ మనడంతో, వారు నివసిస్తున్న 502 నంబర్ గల ఫ్లాట్ లోనికి వెళ్లారు. వెంటనే తలుపు లాక్ చేసి, తన



బ్యాక్‌ప్యాక్ నుండి కత్తిని తీసుకుని, మొదట షేక్ అబ్దుల్లా అబ్దుల్ హమీద్‌పై దాడి చేసి కత్తితో దారుణంగా పొడిచాడు. తన అరుపులు విన్న తన భార్య ఉమ్మతూర్ రఫాయి రిజ్వానా,రావడంతో తనపై కూడ కత్తితో పొడిచాడు. భార్యభర్తలు అక్కడికక్కడే మరణించారు. ఏ–2 గా ఉన్న నిందితుడు మృతుడి జేబులో ఉన్న రూ. 600 వందల రూపాయలను దొంగిలించి అక్కడి నుండి పారిపోయాడు. రాజేంద్రనగర్ డివిజన్, లా అండ్ ఆర్డర్,బృందంతో పాటు, సీసీఎస్, ఎస్వోటి బృందాలను నియమించి,కేసును చెందించడం జరిగిందన్నారు. సైబరాబాద్ సిపి సైబరాబాద్ బృందాలను ప్రశంసించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com